ప్రజాశక్తి
గురువారం 3 అక్టోబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

పురస్కారాలు ప్రదానం

పురస్కారాలు ప్రదానం చేస్తున్న అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వం జిల్లాల ప్రకటించిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను దిగ్విజయం చేసేందుకు విశేషంగా కృషి చేస్తున్న ఎన్‌సిసి అధికారులకు గాంధీజీ 155వ జయంతి సందర్భంగా కస్తూర్బా కళా క్షేత్రంలో నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో స్వచ్ఛతాహి సేవ- 2024 పురస్కారాలు అందజేశారు. బుధవారం గాంధీజీ జయంతి సందర్భంగా కస్తూర్బా కళా క్షేత్రంలో నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో మునిసిపల్, పంచాయతీ పరిశుభ్ర కార్మికులకు,10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్ సి సి అసోసియేట్ ఎన్ సి సి ఆఫీసర్లు గుండాల నరేంద్ర బాబు, సి. వి నాగరాజు, పెట్టీ ఆఫీసర్ అల్లు ఈశ్వర్ రావు చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించి కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, జెడ్పి ఛైర్పర్సన్ ఆనం అరుణమ్మ,నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ మల్లవరపు సూర్య తేజ, జిల్లా పంచాయతీ అధికారిణి సుస్మిత, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్త అధికారిణి ఉషారాణి పాల్గొన్నారు.

ఆశావాహుల్లో ఉత్కంఠ..!

తమ్ముళ్లలో నామినేటెడ్ ఆశలు - నేడు రెండో జాబితా విడుదల

రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ రెండో జాబితా నేడు విడుదల చేస్తారని తెలుస్తోంది. రెండు రోజుల క్రితమే చేయాల్సి ఉండగా వివిధ కారణాలతో వాయిదాపడినట్లు సమా చారం. నూతన కూటమి ప్రభుత్వం వంద రోజుల తరువాత నామినేటేడ్ పోస్టులు గత నెల 24న భర్తీ చేసింది. రాష్ట్ర వ్యాపితంగా 20 చైర్మన్ల పోస్టులు భర్తీ చేయగా, జిల్లాకు రెండు దక్కాయి. టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌కు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్, జనసేన నాయకులు వేములపాటి అజయ్‌కుమార్‌కు టిడ్కో కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం దక్కింది. రెండో జాబితాపైనే నేతలంతా ఆశలు పెట్టుకున్నారని తెలుస్తోంది. ఈ పదవుల కోసం అనేక మంది నేతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. పదవుల కోసం ఎవరూ ధరఖాస్తులు చేయొద్దని తామే చూసు కుంటామని టిడిపి అధినేత ప్రకటించినట్లు తెలిసింది. అంతా పైవాడి దయా అంటూ నేతలు ఆశపెట్టు కున్నారు. మొత్తం పదవుల్లో 20 శాతం జనసేన, పది శాతం బిజెపికి దక్కను న్నాయి.టిటిడి చైర్మన్, సభ్యుల పోస్టులు మాత్రం తిరుమల బ్రహ్మోత్సవాల తరువాత ఉంటాయని తెలుస్తోంది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నూతన ప్రభుత్వం రెండో జాబితా నామినేటెడ్ పోస్టులు భర్తీకి రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సం దర్భంగా గతనెల 24న చైర్మన్లు, సభ్యుల పోస్టులు భర్తీ చేశారు. జిల్లా నుంచి రెండు చైర్మన్లు, ముగ్గురు సభ్యులకు మాత్రమే అవకాశం దక్కింది. రెండో జాబితాకు కసరత్తు పూర్తి చేసినట్లు తెలిసింది. టిడిపి, జనసేన, బిజెపిల నుంచి పదవులు ఆశిస్తున్న వ్యక్తులు అధికంగా కనిపిస్తున్నారు. దీంతో అధిష్టానం దరఖాస్తులు ఆహ్వానించలేదు. తీవ్ర ఒత్తిడి ఉండడంతో టిడిపి కేంద్ర కార్యాలయమే జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఐదేళ్ల కాలంలో పనిచేసిన నాయకులు, కొత్తగా వచ్చిన నేతలు ఎవరి ప్రాధాన్యత ఎంత? అనే విషయాలు పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత సిఫార్సులు కాకుండా అన్ని కోణాల్లో అభ్యర్థులను పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలిసింది. ఎప్పటి నుంచో పార్టీ కోసం పనిచేసి, ఆర్థికంగా నష్టపోయినవారు, కేసులు పెట్టించుకున్నవారు, ప్రభుత్వ దాడులు ఎదుర్కొన్న వారు పదవులు ఆశిస్తున్నారు. వైసిపి నుంచి ఎన్నికలకు ముందు టిడిపిలోకి వచ్చిన నేతలు, ఎంఎల్ఎ టికెట్ దక్కించుకొని విజయం సాధించారు. వారి అనుచరులు, బంధువులు, స్నేహితుల కోసం సిఫార్సులు చేస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఎవరికి నామినేటెట్ పదవులు వర్తిస్తాయో అర్థం కావడం లేదు. పార్టీ అధిష్టానమే తమకు వదిలిపె ట్టాలని మేం చూసుకుంటామని చెబుతున్నట్లు సమా చారం. ఈ నేపథ్యంలో ఎవరికి పదవి వస్తుందో అర్థంకాని పరిస్థితులున్నాయి. ఎవరిని అడిగినా అంతా పై వాళ్ల దయ అంటూ, నిట్టూర్చుతున్నారు. ఎంత కష్టపడ్డా ఎవరికో ఇస్తారు అంటూ మరికొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో జిల్లాలో ఆశావాహులు పెద్దఎత్తున నామినేటెడ్ కోసం ఎదురుచూస్తున్నారు.

అంతా ఆ పైవాడి దయా..!

టిడిపి సీనియర్లు తమకు నామినేటెడ్ వస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారు. అంతా పైవాడిదే అంటున్నారు. తొలి జాబితాలో పేర్లు లేకపో వడంతో నిరాశ చెందారని వారు రెండో దశలోనైనా తమ పేరు ఉంటుందని ఆశపడుతున్నారు. ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నా ఏం జరుగుతుందోనని ఆందోళన ఉంది. నామినేటెడ్ పోస్టుల్లో 20 శాతం జనసేన, 10 శాతం బిజెపికి ఇవ్వాల్సి ఉటుందని తెలుస్తోంది. జిల్లాలో ఎంఎల్ఎ టికెట్ ఆశించి భంగపడ్డ నేతలకు అవకాశం దక్కలేదు. మాజీ మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డి,పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, కావలి నియోజకవర్గం నుంచి మాలేపాటి సుబ్బానాయుడు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంఎల్ఎలు కంభం విజయరామిరెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, బొల్లినేని రామారావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ టి, అనూరాధ, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, డాక్టర్ జెడ్ శివప్రసాద్, ఆనం వెంకటరమణారెడ్డి, గూటూరు కన్నబాబు, ఎస్‌సి నాయకులు జెన్ని రమణయ్య, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తిరుమల నాయుడు, సూళ్లూరుపేట నుంచి శ్రీపతి బాబు, మాజీ జెడిపి ఛైర్మన్ చెంచలబాబుయాదవ్, వంటి నేతలు నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూశారు. ఎవరిని వరిస్తుందో చూడాలి. ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నా అధిష్టానం మాత్రం మేం చూసుకుంటాం అంటూ దాటవేస్తుంది. ఏం జరుగుతుందో చూడాలి.

చేజర్ల తహశీల్దార్‌కు సైబర్ నేరగాళ్లు బురిడి

రూ.3.50 లక్షల స్వాహా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. దీనికి పండితులు, పామరులు ఎవరూ అతీతులు కావడం లేదు. తాజాగా చేజర్ల తహశీల్దారును సైబర్ నేరగాళ్లు బురిడి కొట్టించారు. ఇదెట్ రోజుల క్రితం తహశీల్దార్ వెంకటరమణకు ఫోన్‌కాల్ వచ్చింది. తాము ఎసిబి నుంచి ఫోన్ చేస్తున్నామని, మీరు ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారని , ఏ క్షణమైనా దాడులు చేస్తామని, బెదిరించారు. ఇలా ఐదు రోజులు ఫోన్ సంభాషణ చేశారు. ఇటీవల తమకు ఐదులక్షల రూపాయలు పంపితే కేసు నుంచి బయటపడేస్తామని, తామంతా ఒక్కటేనని చెప్పుకొచ్చారు. మరో నెల రోజుల్లో ఉద్యోగ విమరణ చేయ నున్న తహశీల్దారు ఇలాంటి సమయంలో కేసులెందుకని రూ 3.50 లక్షలు వారికి పంపారు. ఇంతటితో ఆగకుండా మళ్లీ డబ్బులు కావాలని బెదిరింపులకు దిగారు. ఫోన్ నెంబర్లు పరిశీలించడంతో అనుమానం వచ్చిన తహశీల్దార్ పోలీసులను ఆశ్రయించారు. ఈ సంగం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన సైబర్ నేర గాళ్లు పనిగా పోలీసులు గుర్తించారు. తహ శీల్దార్ వెంకటరమణ లబోదిబో అంటున్నారు.

విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు..!

◆ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోరుతూ కార్మిక సంఘాలు ర్యాలీ

◆ప్రయివేటీకరణ ఆలోచనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్

నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుటిల ఆలోచనలను వ్యతిరేకిస్తూ 'విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు' అన్న నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక, కర్షక, ట్రేడ్ యూనియన్లు దశల వారీగా ఆందోళన నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో బుధవారం నగరంలో జాతీయ కార్మిక సంఘాల ఐక్యవేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు భారీ స్థాయిలో ఆత్మకూరు బస్టాండ్ నుంచి నిరసన ర్యాలీ చేపట్టారు. ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకట సుబ్బయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు సి.ఎస్ సాగర్, ఏ ఐ ఎఫ్ టి యు న్యూ నాయకులు యానాదయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం నాయకులు మాట్లాడారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరించాలని కేంద్రంలోని బిజెపి కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. విశాఖ ఉక్కుపై కేంద్ర మంత్రులు పొంతన లేని ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఇటీవల వైజాగ్ స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న దాదాపు 4,000 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించేందుకు కుట్రపూరితమైన చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరించబోమని, కార్మికుల యొక్క ప్రయోజనాలు కాపాడుతామని హామీ ఇచ్చి, నేడు తూతూ మంత్రంగా ప్రకటనలు ఇవ్వడం దారుణమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు పెద్ద ఎత్తున పోరాటాలు సిద్ధపడతామని నాయకులు ప్రతిజ్ఞభూనారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్, నగర,రూరల్ కార్యదర్శులు జి నాగేశ్వర రావు, కిన్నెర కుమార్, కె. పెంచల నరసయ్య, కె సురేష్,పి. సుధాకర్, రాంబాబు ,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్, ఆంజనేయులు, ఐ ఎఫ్ టి యు నాయకులు రాంబాబు ఏ ఐ ఎఫ్ టి యు న్యూ నాయకులు శరవణ ఉన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం : సిపిఎం

ప్రజాశక్తి -దగదర్తి

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు.బుధవారం జరిగిన మహాసభ ప్రారంభ సూచికగా జిల్లా కార్యదర్శి మూలం రమేష్ జెండా ఆవిష్కరణ గావించారు. ఆ తరువాత సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మాజీ సిఎం బుద్ధదేవ్ భట్టాచార్య, సిపిఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య, మారుబోయిన వెంకరమణయ్య, క్రాపోలయ్య, జెడ్డా మస్తానయ్యలకు నాయకులు నివాళు లర్పించారు. దగదర్తి, అల్లూరు మండలాల సిపిఎం ఏరియా నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం దగదర్తిలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జొన్నల గడ్డ వెంకమ రాజు, తుళ్లూరు గోపాల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వంటేరు సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ రెండు మండలాల్లో ఏ చిన్న సమస్య వచ్చినా అందరూ కలిసికట్టుగా పనిచేయా లన్నారు.సమస్యలను పరిష్కరిం చేందుకు సభ్యులందరూ కృషి చేయా లన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లాకార్యదర్శి మూలం రమేష

సిపిఎం ఏరియా

నూతన కమిటీ ఎన్నిక

అల్లూరు, దగదర్తి ఏరియా కమిటీ ఏడుగురితో కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.. ఏరియా కన్వీనర్‌గా గోపసాని రమేష్, కమిటీ సభ్యులుగా పాటి భాస్కర్, విజయలక్ష్మి, మాలపాటి వెంకయ్య, చల్ల మాల్యాద్రి, పెరికల మాల్యాద్రి, కాలేషా, ఆహ్వాని తులుగా సయ్యద్ రషీద్‌ను ఎన్ను కున్నారు. కార్య క్రమంలో గొల్లపల్లి రామయ్య, మంద మహేష్, గోపసాని మధు, గోపసాని రవి, గురిజాల వెంకటేశ్వర్లు, రెండు మండలాల శాఖ కార్యదర్శిలు, శాఖ సభ్యులు పాల్గొన్నారు.

గోపసాని రమేష్, ఏరియా కన్వీనర్

జిబిలను దాచిపెట్టే సంస్కృతి మాది కాదు..

మాట్లాడుతున్న ఆనం వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డిలా జీఓ లను దాచిపెట్టే సంస్కృతి చంద్రబాబు ది కాదు..ప్రతి హిందూ భక్తుడికి ముఖ్యమంత్రిగా నిజం చెప్పాల్సిన భాధ్యత చంద్రబాబు పై ఉందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆనం వెంకటరమణారెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన నెల్లూరు టిడిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జీఓ గురించి తెలుసుకునే అవకాశం కల్పించింది చంద్రబాబు అని అన్నారు. తనను ప్రశ్నించిన ప్రతి ఒక్కరికీ ఇదే నా సమాధానం..వైష్ణవి మిల్క్ ప్రొడెక్ట్స్ తిరుమలకు రావాల్సిన లారీ దిండిగల్ ఏఆర్ ఫుడ్స్ కు ఎందుకు వెళ్లింది.? ఏఆర్ ఫుడ్స్ నుండి నెయ్యి కిలోమీటర్లు ప్రయాణం చేసి తిరుమలకు నెయ్యి ట్రక్ వచ్చింది..ఏఆర్ ఫుడ్స్ కి నెయ్యి సప్లయ్ చేసే కేపాసిటి లేదన్నారు. తమిళనాడు, యుపి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు కూటమిగా ఏర్పడి టెండర్లు వేశారన్నారు.గత తిరుమల పాలక మండలి టెండర్ నిబంధనలు ఎందుకు మార్చారు? నెయ్యిలో 55 శాతం ఒక్క సంవత్సరంలో తగ్గిస్తే ఎలా నాణ్యత వస్తుందన్నారు..భూమన కరుణాకర్ రెడ్డిది తప్పా.. వైవి సుబ్బారెడ్డి తప్పు చేశాడో చెప్పాలన్నారు..నిజాలు నిగ్గు తెల్చేందుకే సిట్ వేశారు చంద్రబాబు అన్నారు.జగన్మోహన్ రెడ్డి వచ్చిన తరువాత తిరుమలలో టెండర్ రింగ్ జరిగిందన్నారు.తిరుమలలో రివర్స్ టెండర్లలో 38 శాతం తగ్గించారన్నారు. పోలవరంలో మాత్రం ఒక్క శాతం తగ్గించారన్నారు.. డబ్బులు వచ్చే టెండర్ మాత్రం రివర్స్ టెండర్లలో ఒకటి అర తగ్గించారని తెలిపారు..చెవిలో పూలున్న వారికి చెప్పండి మీరు దొంగలు కాదని అన్నారు. కచ్చితంగా వైసిపి వాళ్లు దొంగలే..ఎవరు ఎక్కువ కమిషన్ ఇస్తే వారికే నెయ్యి సప్లయ్ చేసే అవకాశం ఇచ్చారని తెలిపారు..తాము తిరుమల విషయాలు రాజకీయాలు చేయడం లేదన్నారు...జరిగిన తప్పును బయట పెట్టిన దమ్ము ధైర్యం ఉన్నా నాయకుడు చంద్రబాబు అని అన్నారు. .చంద్రబాబు రాజీనామా చేయాలనే వాళ్లు ఎందుకు చెయ్యాలో చెప్పాలన్నారు.ఉన్నత న్యాయ స్థానాన్ని తాము గౌరవిస్తున్నామన్నారు. న్యాయ స్థాన కామెంట్స్ పై తాము స్పందించడం లేదని తెలిపారు.

కంచర్ల రామయ్యను సన్మానిస్తున్న విద్యార్థులు

'ప్రకాశం'లో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : యాజమాన్యం,అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు సంయుక్తంగా ప్రణాళిక బద్ధంగా చేస్తున్న కార్యచరణ వల్లనే ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ రాష్ట్ర స్థాయిలో గణతికెక్కిందని ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్.రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం ఫస్ట్ ఇయర్ విద్యార్థులు ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అన్ని డిపార్ట్ మెంట్ ల ప్రయోగశాలల పరిపూర్ణత, నిర్వహణలో ఆయా శాఖలకు అందిస్తున్న సహకారం ఎనలేనిదని ప్రిన్సిపాల్ ప్రశంసించారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ సకల రంగాల ప్రవీణులు ప్రకాశం విద్యార్థులని అభివర్ణించారు. సాంకేతిక విద్యార్థుల భవితకు "సి"లాంగ్వేజ్ బంగారు బాటలు వేస్తుందన్న విషయం ఫస్ట్ ఇయర్ లోనే గ్రహించాలన్నారు. "సీ" లాంగ్వేజ్ తో పాటు పైథాన్, జావా, తదితర లాంగ్వేగిలలో నైపుణ్యం పెంచేందుకు "కోడింగ్" క్లబ్ ను బలోపేతం చేస్తున్నా మని సాంకేతిక డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ వెల్లడించారు. విజయ ఇంద్రా దేవి మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధమైన కోలాటం, భరతనాట్యం లాంటి కళా ప్రదర్శనలతో ఫస్ట్ ఇయర్ విద్యార్థులు అందరినీ ఎంతో ఆకట్టుకున్నారని ప్రశంసించారు. సినిమా పాటలకు అనుగుణంగా నత్యాలు చేయడం కాకుండా సాంప్రదాయాన్ని నత్యాలతో ఫ్రెషర్స్ డే ని విద్యార్థులు అలరించారు. ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ ఎం లక్ష్మణరావు మాట్లాడుతూ భవిష్యత్తు అంతా పరిశోధనకు ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఇంజనీరింగ్ విద్యను పటిష్టపరిచేందుకు కరస్పాండెంట్ రామయ్య చేస్తున్న సేవలను కొనియాడుతూ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ సూరియా, డాక్టర్ శైలేష్, జి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కాలేజీ అకడమిక్ ఇన్ చార్జి ఎస్. ఎన్.మీరావలి, ఆషాజ్యోతి, సులోచన, బాల బ్రహ్మచారి, ఇంగ్లీష్ అధ్యాపకులు శ్రీనివాస్, మధు, రజాక్, శైలజ, సుధారాణి ఉన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :ఆకలితో ఉన్న వారి ఆకలి తీరుద్దాం.. వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, దాతలందరి సహకారంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆదరణ అనాథ వృద్ధాశ్రమంలో, ఏర్పేడు లక్ష్మీ నరసింహ ఆశ్రమాల్లో భోజనాలు ఏర్పాటు చేర్ఘుశారు. కందుకూరు పట్టణం వీధుల్లో తిరుగుతూ ఉండే యాచకులకు నిరాశ్రయులకు నూతన వస్త్రములు ,భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు సన్మానం

నెల్లూరు :పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి ఉద్యోగ విరమణ చేస్తున్న పదవీ విరమణ చేస్తున్న ఎస్ఐ యం. రాంబాబుని ఎస్పి జి.కృష్ణకాంత్ ఘనంగా సన్మానించారు. బుధవారం ఎస్పి కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేస్తున్న ఎస్ఐ ఎం. రాంబాబుకు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి, పోలీసుశాఖకు వారు అందించిన సేవలను కొనియాడారు. వెల్ఫేర్ ఆర్ఐ రాజారావు, ఎస్బి సిఐ-2 బి.శ్రీనివాస రెడ్డి, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దిపాటి ప్రసాద్ల్, పదవీ విరమణ పొందుతున్న అధికారి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నూతన మద్యం పాలసీని రద్దు చేయాలి

దశలవారీగా మద్య నియంత్రణ చేపట్టాలి - ఐద్వా ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు :టిడిపి కూటమి ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్యం పాలసీ వల్ల కుటుంబాలు ఛిద్రమవుతున్నాయని, రాష్ట్రంలో మద్యపాన నిషేదం అమలు చేయాలని, పూర్తి స్థాయిలో మత్తు పదార్థాలను నిషేధించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నగర కమిటీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ నూతన మద్యం పాలసీని వ్యతిరేకిస్తూ ఐద్వా నగర కమిటీ ఆధ్వర్యంలో మహిళలు కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం వద్ద నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం ధర్నా చేపట్టారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం సాక్షిగా మహిళలు మద్యం సీసాలను పగలగొట్టి ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. రాష్ట్రంలో మద్యనిషేదం అమలు చేసేలా ప్రభుత్వానికి మనస్సు మార్చాలంటూ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు టి.శివకుమారి,షేక్ మస్తాన్ బి,ఐద్వా నగర అధ్యక్ష,కార్యదర్శులు ఎన్. వి.సుబ్బమ్మ,కత్తి.పద్మ లు మాట్లాడుతూ యువత భవితను - మహిళల జీవితాలను నాశనం చేస్తున్న మద్యాన్ని టార్గెట్లు పెట్టి ప్రభుత్వం మద్యం అమ్మడం సిగ్గుచేటన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అంశాలపై దష్టి పెట్టకుండా ఉచిత పథకాల చుట్టూ రాజకీయాలు చేస్తూ మద్యం అమ్మకాలను ఆదాయ వనరులుగా చూడడం దారుణమన్నారు. మద్యాన్ని నిషేధించాలని, నూతన మద్యం పాలసీని రద్దు చేసే దిశగా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహిళల మీద జరుగుతున్న దాడులకు, అత్యాచారాలకు హత్యలకు మూలమైన మద్యం మత్తు పదార్థాలను అరికట్టాల న్నారు. రూ. 99 మద్యం బాటిల్ విక్రయిస్తామని క్యాబినెట్‌లో నిర్ణయించడం సిగ్గుచేటన్నారు. మంచి ప్రభుత్వం అనేటువంటిది ప్రభుత్వ విధానాలను బట్టి,ప్రజలు అభిప్రా యపడాలి కానీ ప్రభుత్వం తమ సొంత డబ్బాని తామే కొట్టు కున్నట్లు ఉంది అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలోకె .సంపూర్ణ,షేక్ మహమ్మదా,షేక్ షాహిన్,షకీలా,లక్ష్మి, వెంకటేశ్వరమ్మ, మస్తానమ్మ, సల్మా,షేక్ శిలారమ్మ, భార్గవి, భాగ్యమ్మ, కొండమ్మ ఉన్నారు.

గాంధీ బొమ్మ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు

జాతిపితకు ఘన నివాళి

నెల్లూరు మహాత్మగాంధీ సేవలు నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని మేయర్ స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు. బుధవారం మహాత్మ గాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న మహాత్ముని విగ్రహానికి , నగర పాలక సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఎస్‌పి కార్యాలయంలో..శాంతి, సత్యం, అహింస వంటి అంశాలను తన ప్రధానమైన ఆయుధాలుగా చేసుకోని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహోన్నత మైన వ్యక్తి గాంధీ అని ఎస్‌పి కష్ణకాంత్ పేర్కొన్నారు. బుధవారం ఎస్పి కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

జిజిహెచ్‌లో.. జాతి పిత మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఏసి సుబ్బారెడ్డి ప్రభుత వైద్యశాలలో నిర్వహించారు. ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ గంగాధర్ మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ హెచ్ఓడి డాక్టర్ కళారాణి సిబ్బంది పాలుగొన్నారు.

32వ డివిజన్‌లో.. రాష్ట్రంలో తక్షణమే మద్య నిషేధం అమలు చేయాలని, సంపూర్ణ మద్యనిషేదం అమలు చేయడమే గాంధీకి మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య అన్నారు.


32వ డివిజన్‌లో..

బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకోని 32వ డివిజన్ వెంకగళరావు నగర్ సిపిఎం మహిళా సంఘం నాయకులు మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. సిపిఎం నెల్లూరు రూరల్ కమిటీ సభ్యులు ఎస్‌కె ఖలీల్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు మహిళా సంఘం జిల్లా నాయకులు ఎస్‌కె శంషాద్ మాట్లాడారు. నారాయణమ్మ, బషీర్ అమ్మ, షమీం, మల్లీ, ఆశ, పప్పీ తదితరలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి మాంగాటి గోపాల్ రెడ్డి నగరంలోని గాంధీ బొమ్మ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

వైసిపి కార్యాలయంలో... నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు నివాళి అర్పించారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆ మహాత్ముల చిత్రపటాలకు పూలమాలు వేసి ఘన నివాళి అర్పించారు.

టిడిపి కార్యాలయంలో.. టిడిపి జిల్లా కార్యాలయంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో జాతిపితకు నివాళి అర్పించారు. ముఖ్య అతిథులుగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ హాజరై గాంధీ చిత్ర పటానికి నివాళు లు అర్పించారు.

ప్రజాశక్తి - లింగసముద్రం :మండలం లోని చినపవనిలోని గ్రామ సచివాల యంలో బుధవారం సర్పంచ్ దామా సీతారామయ్య అధ్యక్షతన స్వచ్ఛత హీ దివాస్ గ్రామ సభ నిర్వహించారు.ఎస్ డబ్ల్యూపిసి సెంటర్ ను ప్రారంభించారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు, సర్పంచ్ సీతారామయ్య, అధికారులు ప్రజాప్రతినిధులు నివాళు లర్పించారు.ఎంపిడిఓ కట్టా శ్రీనివాసులు. ఇఒపిఆర్‌డి వి. రామసుబ్బారావు,ఎపిఓ సమీర్ బాషా. టిపి.మహేంద్ర టిడిపి నాయకులు మనోహర్ ఉన్నారు.

లింగసముద్రం మండలంలో..

కందుకూరులో రక్త దాన శిబిరాన్ని పారంభిస్తున్న కమిషనర్ అనూష

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు: పొట్టి శ్రీరాములు బజార్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహనికి మున్సిపల్ కమిషనర్ కె అనూష చేతుల మీదుగా పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. బిజెపికి చెందిన కార్యకర్తలు వచ్చి గాంధీ మహాత్ముడికి పూలమాలలు వేశారు. నగర ఆర్యవైశ్య టిడిపి నాయకులు, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు,నాయకులు కొంతమంది జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నల్లమల్లి వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి వరదరాజా గారి సారథ్యంలో నిర్వహించడం జరిగింది. 20 మంది రక్తదానం చేశారు. వైసిపి కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళి అర్పించారు. పట్టణ వైసిపి అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రేణమాల అయ్యన్న, జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, సచివాలయం కన్వీనర్లు గల్లా వెంకటేశ్వర్లు, షేక్ రహీమ్,షేక్ బికారి, నాగరాజు, ప్రసన్న కుమార్, మాల్యాద్రి ఉన్నారు.

రక్షణ కల్పించండి..

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఇందిరమ్మ కాలనీవాసులు సిరిమల్లి ఏడుకొండలు, తన్నీరు మౌనిక కల్యాణి తమకు రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు. తాము ఇష్టపడి వివాహం చేసు కున్నామని, తమకు ప్రాణ రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను కోరారు. బుధవారం నెల్లూరు జిల్లా జర్నలిస్టు భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాము నెల్లూరు ఇందిరమ్మ కాలనీ వాసులమని, ఎనిమిదేళ్లనుంచి ఒకరినొకరు ఇష్టపడుతున్నామని తెలిపారు. ఇరువురి కులాలు వేరు అయినందున తల్లిదండ్రులు అంగీకరి ంచడం లేదన్నారు. వయసు రీత్యా మేజర్లుమైన తాము 2024సెప్టెంబర్ 28న , తెలంగాణ జనగామ జిల్లా లోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వివాహం చేసుకున్నామని తెలిపారు. అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి, రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు

పిడుగు పడి గేదె మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు : పిడుగులు పడడంతో పాడి గేదె, దూడ దుర్మరణం చెందిన సంఘటన గుడ్లూరు మండలం పూరేటి పల్లిలో బుధవారం జరిగింది. పూరేటిపల్లికి చెందిన పణింద్ర అనే రైతుకు చెందిన పాడి గేదెని దూడని మేత కోసం పొలం పంపించారు. ఊహించిన విధంగా పిడుగులు పడి వర్షం మొదలు కావడంతో కొన్ని గేదెలు చెట్టు కింద చేరాయి. పిడుగు పడటంతో సుమారు రూ. 80 వేల విలువైన గేదె దూడ దుర్మరణం చెందాయి

కమిషనర్‌ను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపల్ కమిషనర్ అనూషను బుధవారం టిడిపి సీనియర్ నాయకులు మాదాల మాల్యాద్రి, పువ్వాడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. 32 వ వార్డులో మాదాల మాల్యాద్రి ఇంటి వద్ద నుండి రోడ్డు వరకు డ్రైనేజీ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి-గుడ్లూరు : ఇసక లోడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు గుడ్లూరు ఎస్సై వెంకట్రావు బుధవారం తెలిపారు. మండలంలోని రాళ్లపాడు మూడు ఇసుక లోడు ట్రాక్టర్లు, లింగసముద్రం మండలం పెద్ద పవన్ కు చెందిన మరో మూడు ఇసుకలోడు ట్రాక్టర్లు, జానకిని పేట ,గుడ్లూరుకు చెందిన ఒక్కొక్క ఇసుకలోడు ట్రాక్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా మన్నేరు నుంచి కావాలి పట్నానికి తరలిస్తుండగా ఎస్సై తనిఖీలు నిర్వహించి అక్రమంగా తరలిపోతున్నట్లు గుర్తించి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -ఉలవపాడు : రాష్ట్రస్థాయి పోటీలకు చాకిచర్ల పాఠశాల చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జనార్ధన్ రావు తెలిపారు. సోమవారంప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పేన్నమిట్ట పాఠశాలలో జరిగిన అండర్ 14 బాయ్స్ వాలీబాల్, సింగరా యకొండ లో జరిగిన అండ్ 17 బాయ్స్ హ్యాండ్ బాల్ నందు జరిగిన పోటీల్లో క్ చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ప్రధానోపా ధ్యాయులు జనార్ధన్ రావు ఎస్.ఎం సి చైర్మన్ ఆర్. సుధాకర్ అభినందించారు.

ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆటోలను నడుపుకోవాలని సిఐ వెంకట్రావు సూచించారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆటో డ్రైవర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆటోల్లో డ్రైవర్లకు పక్కన ప్రయాణికులను కూర్చో పెట్టుకోకూడద న్నారు. పరిమితికి అనుగుణంగా ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్స్ కలిగి వాహనంకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. లేకపోతే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారణలో భాగంగా ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా ఉంటూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు కలిగి ఉండాలని పలు అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : కావలి సబ్ జైలులో గాంధీ జయంతి సందర్భంగా బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా లోక్అదాలత్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో అడిషనల్ జుడిషియల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేట్ శ్రీ.జి.విక్రమ్ సిన్హా ముఖ్య అతిథిగా హాజరై అక్కడున్న ఖైదీలకు కొన్ని చట్టాలను, గాంధీజీ చేపట్టిన అహింసా వాదనను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచిగా మెలగాలని తెలిపారు. అనంతరం అక్కడున్న ఖైదీలకు పండ్లు పంపిణీ చేశారు. లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, న్యాయవాదులు ఎస్.ఎక్స్.కెనెడి, కె.మనోజ్ఞ, లోక్అదాలత్ మెంబర్ ఎం.మాలకొండారెడ్డి, సూపరింటెండెంట్ చిన్న సుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ సరుకులు ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని తహశీల్దార్ సుభద్ర బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని యూనియన్ రోడ్డులో ఎండియు వాహనం ద్వారా లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందిస్తున్న తీరును ఆమె పరిశీలించారు. లబ్ధిదారులను సకాలంలో రేషన్ సరుకులు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సకాలంలో లబ్ధిదారులందరూ ప్రభుత్వం అందిస్తున్న సరుకులను సరఫరా చేయాలని ఎండియు ఆపరేటర్‌కు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో విఆర్ఒలు వెంకటరమణ, జాఫర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

కరాటే పోటీలకు విగ్నేష్ ఎంపిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఎస్.విగ్నేష్ అనే విద్యార్థి అండర్-19 స్కూల్ గేమ్స్ కరాటే పోటీలలో విజయం సాధించి నేషనల్ పోటీలకు ఎంపికయ్యాడు. గత మూడేళ్లుగా పోటీపడ్డ ప్రతి పోటీలో ప్రతిసారి విజయాలు సాధిస్తూ ఉన్న విగ్నేష్ ఆత్మకూరు పట్టణ నివాసి ప్రస్తుతం ఉదయగిరి ఎంఇఒ-2గా ఉంటున్న తోట శ్రీనివాసులు ముద్దుల మనవడు. కడప జిల్లా రాజంపేటలో మంగళవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్టేట్ కరాటే పోటీలలో ఇంటర్మీడియట్ విద్యార్థితో పోటీపడి గెలుపొందాడు. రెజ్లింగ్, కరాటేలలో మూడేళ్లుగా తర్ఫీదు పొంది ఉత్తమ ప్రతిభ గాంచిన విగ్నేష్ అదేస్ఫూర్తితో పట్టుదలతో ఈ పోటీలో పాల్గొని జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. డిసెంబర్ 27 నుండి 30వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ స్టేడియంలో నేషనల్ పోటీలు జరుగుతాయి. తమబిడ్డ కరాటే పోటీలలో జాతీయస్థాయికి సెలెక్ట్ కావడం తమకి ఎంతో సంతోషంగా ఉందని అబ్బాయి రాణించేందుకు దోహదపడిన గురువు వాసుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని జాతీయ పోటీలలో గెలుపొంది ఆత్మకూరు పేరును నిలబెట్టాలని తోట శ్రీనివాసరావు, వారి సతీమణి పద్మావతి కోచ్ వాసు ఆశాభావం వ్యక్తపరిచారు.

నేడు గ్రామసభ

ప్రజాశక్తి-ఉదయగిరి : 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయింపుపై గ్రామసభ జరుగుతుందని ఇన్‌ఛార్జ్ ఇఒపిఆర్‌డి షేక్.కరిముల్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బుదవారం మాట్లాడుతూ గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం అధ్యక్షతన సమావేశం జరుగునని ఆయన తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చుపై సమస్యలు గుర్తింపు తదితర అంశాలపై తీర్మానాలు జరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రజాశక్తి-కొడవలూరు : నార్త్‌రాజుపాలెం పంచాయతీ గ్రామసభ గురువారం నిర్వహిస్తున్నట్లు సర్పంచి బొచ్చు సుప్రియ తెలిపారు. ఈ గ్రామసభకు ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ముగిసిన సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-కావలి : కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజీ చేపట్టిన 15 రోజుల స్వచ్ఛత హీ సేవా ప్రచార కార్యక్రమం బుధవారంతో ముగిశాయి. గాంధీజీ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వ యువజన శాఖ ఇచ్చిన పిలుపుమేరకు కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్వచ్ఛత ప్రాధాన్యతను తెలిపే వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వీరారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యా ర్థులు, అధ్యాపక అధ్యాపకేతర బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ ఎం.సుశీల నిర్వహించారు.

పలుచోట్ల గాంధీ జయంతి వేడుకలు

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మహాత్మా గాంధీ పినాకిని సత్యాగ్రహ ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మండలంలోని పల్లిపాడు గాంధీ ఆశ్రమంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కలెక్టర్ ఆనంద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ స్వాతంత్య్ర సమరయోధురాలు పొణకా కనకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఆశ్రమంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై దృష్టి పెట్టామని, త్వరలోనే నిధులు కూడా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామ న్నారు. అనంతరం ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఆశ్రమంలోని గ్రంథాలయాన్ని అన్ని వసతులతో అందుబాటులో తీసుకొస్తా మని ఆమె తెలిపారు. పల్లిపాడుకు తమ కుటుంబానికి ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. కార్యక్రమంలో దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, రావెళ్ల వీరేంద్ర చౌదరి, చెంచు కిషోర్ బాబు, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ సురేష్ నాయుడు, రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ ట్రెజరర్ సురేష్ జైన్, ఆశ్రమ అడ్వైజర్ రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ గుణపాటి ప్రసాద్ రెడ్డి, రవి ప్రకాష్, రాజేంద్రప్రసాద్, ప్రసన్నాంజనేయు లు, రంగయ్య నాయుడు, శ్రీహరిరెడ్డి, తదితర మేనేజింగ్ కమిటీ, గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు, సుకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : గాంధీజీ జయంతి సందర్భంగా బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్‌రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గోపినాథ్, కెజిబివి మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ, లక్ష్మీదేవి, నవోదయ విద్యాలయం లో డిసిపల్లి సచివాలయంలో కూటమి నాయ కులు వెంగలరెడ్డి, నారాయణ రెడ్డి, స్టేషన్ లో గాంధీజీ చిత్రపటానికి పూల మాలలేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయంలో బుధవారం గాంధీజీ 155వ జయంతిని ఘనంగా ఎంపిడిఒ పోలీస్ స్టేషన్ ఉపాధి హామీ ఐసిడిఎస్ మండల విద్యా వనరుల కేంద్రం మేకపాటి వ్యవసాయ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అధికారులు సిబ్బందితో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుభద్ర, ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ శ్రీనివాసరాజు, ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ, ఎపిఒ శ్రీనివాసులు, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, సిడిపిఒ, అన్ని కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : మండల కేంద్రమైన కొడవలూరు పోలీస్ స్టేషన్‌లో గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : గాంధీజీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రీల జయంతి సందర్భంగా ఎంఇఒ కార్యాలయంలో అధికారులు చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, లైబ్రేరియన్ నారాయణ, జెవివి నాయకులు వేము పెంచల య్య, గాడి సుధాకర్, టీచర్ రహమతుల్లా, సిఆర్‌పి మహబూబ్ బాషా, తపాలా ఉద్యోగి రహమతుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల ప్రజా పరి షత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి పద్మజరెడ్డి ఎంపిడిఒ కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఎంపిడిఒ శ్రీనివాసులు, సీనియర్ సహాయ కులు మనోహర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గాంధీజీని స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీజీ జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, టిడిపి రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కేత విజయభాస్కర్ రెడ్డి, సుంకర పెంచలయ్య చౌదరి, టిడిపి యువ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కౌన్సిలర్లు షేక్ గౌస్ బాషా, సూరా భాస్కర్ రెడ్డి, కొప్పోలు రమాదేవి, జి.వేణు, కొప్పోలు చిన్నపరెడ్డి, గౌరీ షబ్బీర్, సాగర్, తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు టిడిపి కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోట్లురి శ్రీనివాసులు, తిరివీది ప్రసాద్, జనిగర్ల మనోహర్ మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో.. కావలి నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని వారి నివాసం వద్ద ఉన్న కార్యాలయంలో గాంధీజీ జయంతి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, పరుసు మాల్యాద్రి, కనుమర్లపూడి వెంకట నారాయణ, కనపర్తి రాజశేఖర్, అక్కిలిగుంట మాల్యాద్రి, నాయబ్ రసూల్, కలికి శ్రీనివాసులు రెడ్డి,పేరం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. గాంధీజీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రీల జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కావలి ఇన్‌ఛార్జ్ పొదలకూరు కళ్యాణ్, స్పోక్స్ పర్సన్ లేళ్ళపల్లి సురేష్ బాబు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మా మానస, బిసి సెల్ అధ్యక్షుడు కమలాపూర్ శ్రీనివాస్ గౌడ్, జలదంకి మండల అధ్యక్షులు దివిగారి నరేంద్ర చౌదరి, నియోజవర్గ సేవాదళ్ అధ్యక్షుడు గాడి బత్తిని నవీన్, శేషయ్య, లాలం వెంకటేశ్వర్లు, మోర్ల బసవయ్య, తాడిపత్రి బాలు, వాళ్ల పవన్ కుమార్, గురవయ్య, లాలం వాసు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

విట్స్ కళాశాలలో.. స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీజీ జయంతిని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.శేషయ్య గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్‌కుమార్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ దొడ్ల ప్రత్యూష రెడ్డి, అకడమిక్ మెంబర్ లిఖిత్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వెంగళరావు నగర్‌లో.. స్థానిక వెంగళరావు నగర్ శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ హై స్కూల్‌లో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ట్రంక్ రోడ్డులోని గాంధీ మహాత్ముని విగ్రహానికి 10వ ఆంధ్ర నావల్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా పూల మాలలు వేసి జయంతి ఉత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి. అధికారి తిప్పిరెడ్డి కొండారెడ్డి కేడెట్స్‌ను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం స్వచ్ఛ త హీ సేవా ముగింపు కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణాన్ని కాడెట్స్ శుభ్రం చేశారు. కార్యక్రమంలో జీవశాస్త్ర అధ్యాపకులు అంజాద్ అలీ, ఎన్.సి.సి. కేడెట్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : నారాయణ విద్యాసంస్థల ఆవరణంలో గాంధీజీ జయంతిని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు రొటేరియన్ బొచ్చు వీరాస్వామి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ విలువలతో అహింసా మార్గం ద్వారా గాంధీజీ కలలు కన్నా సమాజం కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి, ప్రముఖ రోటరీ క్లబ్ గవర్నర్ డాక్టర్ మాధవరెడ్డి, నారాయణ కళాశాల స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్, ఎఒ నరసింహారావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవిక్లబ్ గౌరవాధ్య క్షులు డాక్టర్ పాదర్తి నాగరాజు, జ్ఞానపీఠం అధ్యక్షులు, భీమ్ మెడిటేషన్ జిల్లా శ్రీనివాసులు మాట్లాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆత్మకూరు యూనిట్ ఆధ్వర్యంలో ఆత్మకూరు యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి సభ్యు లందరూ ఘనంగా నివాళులర్పించారు. తరువాత సంఘ అధ్యక్షులు శ్రీరాములు , ప్రధాన కార్యదర్శి కె.సుధాకర రావు, గౌరవాధ్యక్షులు వై.రమణయ్య, ఎ.రామ్మూర్తి ఉపన్యాసించారు. కార్యక్రమంలో జెవివి నాయకులు, యుటిఎఫ్ నాయకులు పాల్గొని ప్రసంగించారు. వందన సమర్పణ జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌరవ మండల పరిషత్ అధ్యక్షులు కేత వేణుగోపాల్ రెడ్డి, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలో గాంధీజీ 155వ జయంతి వేడుకలను జాతీయ స్వచ్ఛత వక్షోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. వ్యవసాయ కళాశాలలో జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి.రమేష్ ద్వారా విద్యార్థులు ఉత్సాహంతో చేస్తున్న పలు కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులు కీర్తి శ్రీ, కార్తికేయ, పునీత్, సూర్య, లోహిత్, గగన్, స్వరూప, గాంధీజీ జీవిత చరిత్రను వివిధ రకాలుగా వర్ణించారు, బోధన సిబ్బంది డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ సునీత, డాక్టర్ నారాయణ స్వామి, డాక్టర్ కిషన్ తేజ, డాక్టర్ బాలచందర్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

4న సిఐటియు నాయకుల ధర్నా

ప్రజాశక్తి-కొడవలూరు

మాట్లాడుతున్న తలారి నరసింహులు

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద 4వ తేదీన సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు ధర్నా నిర్వహిస్తున్నట్లు మండల కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు తలారి నరసింహులు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక అందిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అందించకపోవడంతో భవన కార్మికులు, ట్రాక్టర్ యజమానులు పనులు లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పర్మిషన్ ఇచ్చిన ఇసుక రీచ్‌లో దూర ప్రాంతాల్లో ఉండడం వల్ల రవాణా ఖర్చులు అధికం అవుతున్నాయని వాపోయారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టే పేదలకు ఇసుక దూరమైందన్నారు. దాంతో తాపీ మేస్త్రీలకు కూలీలకు పనులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. టిడిపి నాయకులు ఈ కూటమి ప్రభుత్వంలో ఇసుక మాఫియా నడుపుతూ ఇసుక బుకింగ్ పేదలకు దక్కనీయకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఉచిత ఇసుక ప్రతి ఒక్కరికీ అందేలాగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని ఆయన కోరారు. పై డిమాండ్ల సాధనకై 4న తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సిఐటియు నాయకులు, సిపిఎం నాయకులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రతిఒక్క కూలి 100 రోజులు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) పిడి బి.గంగాభవాని పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొత్త పనులు చేపట్టడానికి 2025 - 2026 సంవత్సరానికి గానూ కరటంపాడు గ్రామ సచివాల యంలో సర్పంచ్ పూనుగుంట రేవతి అధ్యక్షతన జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) గంగాభవాని ఆధ్వర్యంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ప్రాథమిక గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కరటంపాడు గ్రామపంచాయతీకి రూ.75 లక్షలు బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. దానిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఇంకనూ ఎక్కువశాతం ఉపయోగించు కోవాలని కోరారు. పండ్ల తోటలు, పూల తోటలు, ఫారం పాండ్స్, గట్ల వెంబడి చెట్ల పెంపకం రైతుల పొలాలకు మట్టి తోలుట వంటి వ్యక్తిగత పనులను రైతులు ఎక్కువగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా వ్యవసాయ అనుబంధ పనులపై పనులను కూడా రైతులు, కూలీలు, ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ప్రతిఒక్క కూలి కుటుంబం కూడా 100 రోజులు ఉపాధి హామీ పనిని సద్వినియోగం చేసుకున్నట్లయితే మీ గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలైన సిసి రోడ్లు , డ్రైన్స్, కల్వర్ట్, ప్రభుత్వ భవనాలు కావాల్సిన అధిక మొత్తంలో ఉపయోగించుకునే మెటీరియల్ పుష్కలంగా ఉంటుం దని తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ప్రతి పేదవాడు ప్రతి కుటుంబం సంతోషంగా ఉండేందుకు ఈ ప్రభుత్వం తెలియ జేశారు. ఉపాధి హామీ నిధులను అధిక మొత్తంలో మౌలిక వసతి కల్పనకు ఉపయోగించుకుంటా మన్నారు. సర్పంచి పోనుగుంట రేవతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి రావాల్సిన పనులను 2025-26 సంవత్సరానికి సంబంధించిన గ్రామ నాయకులు గ్రామ పెద్దలు, రైతులు, కూలీలతో కలిసి ప్రణాళిక తయారు చేసుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఒ శిరీష, ఇఒపిఆర్‌డి ఉషారాణి, పంచాయతీ సెక్రెటరీ నరసింహులు, ఎఫ్ఎ ఫీల్డ్ అసిస్టెంట్ బాబు, ఉపాధి కూలీలు, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డ్వామా పిడి గంగాభవాని

రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-బిట్రగుంట : నెల్లూరులోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన అండర్-14 బాలుర, బాలికల ఆటల పోటీలలో బిట్రగుంట హోలీ ఫ్యామిలీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పేట్ల ప్రణీత, 6వ తరగతి చదువుతున్న పీట్ల సుమంత్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ - ఫుట్ బాల్, ఖోఖో జిమ్నాస్టిక్స్ ఎంపికలలో జిల్లాజట్టుకు ఎంపికైనట్లు పాఠశాల నిర్వాహకులు సిస్టర్ ఆంటోనేట్, ప్రధానోపాధ్యా యిని సిస్టర్ గీతాకుమారి, వ్యాయామ ఉపాధ్యా యులు స్టీఫెన్ మార్క్ బుధవారం తెలియజేశారు. వారు మాట్లాడుతూ మానసిక వికాసానికి క్రీడలు చాలా అవసరమని చదువుతో పాటు క్రీడల్లో పాల్గొ నాలని తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

చెకుముకి పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక ఉన్నత పాఠశాలలో బుధ వారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీ పరీక్షలో చిలకపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 28వ తేదీ నెల్లూరులో జరిగే జిల్లాస్థాయి పోటీకి ఎంపికైనట్లు ఎంఇఒ ధనలక్ష్మి తెలిపారు. ఈ పోటీలకు మండలంలోని ఎపి మోడల్ స్కూలు, పొంగూరు ఉన్నత పాఠశాల, మర్రిపాడు హైస్కూల్, కెజిబివి, చిలకపాడు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన చిలకపాడు విద్యార్థులను ఎంఇఒ ధనలక్ష్మి, మర్రిపాడు హెచ్ఎం పద్మలత, జెవివి నాయకులు ఎం.పెంచలయ్య, లైబ్రరీ నారాయణరావు, తదితరులు అభినందించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

లారీ బోల్తా ..

ప్రజాశక్తి-దగదర్తి

కోలార్ నుంచి టమోట లోడుతో లారీ కలకత్తాకు వెళు తుండగా ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడిన ఘటన మండల పరిధిలోని అల్లూరు రోడ్డు జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. దగదర్తి ఎస్ఐ జంపానికుమార్ విషయం తెలుసుకొని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని యుద్ధ ప్రాతిపదికన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని ప్రయత్నాలు ప్రారంభించినా అప్పటికే వేలాది వాహనాలు అడ్డదిడ్డంగా ఉండడంతో సుమారు నాలుగు గంటల పాటు శ్రమించి బోల్తా పడిన వాహనాన్ని క్రేన్ సహాయంతో పక్కకు తప్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జంపాణి కుమార్ మాట్లాడుతూ వేకువజామున 2గంటల సమయంలో లారీ బోల్తా పడిందని వారు తెలిపారు. బ్రిడ్జి మరమ్మతులు గురవడంతో రాకపోకలు ఇబ్బంది ఉండకుండా ఉండేందుకు నేషనల్ హైవే సిబ్బంది ఒక దారిపై రాకపోకలను సాగిస్తున్నారన్నారని తెలిపారు. లారీ అతివేగంగా వచ్చి మలుపు తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడిందని తెలిపారు. దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామన్నారు.

మద్యం నిల్వపై కేసు నమోదు

ప్రజాశక్తి-అనంతసాగరం

అనుమతి లేకుండా ఇంట్లో మద్యం నిల్వచేసిన వ్యక్తిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సూర్యప్రకాష్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకెళ్తే.. అనంతసాగరం మండల కేంద్రంలో బద్వేల్ టర్నింగ్ సెంటర్ వద్ద నివాసం ఉంటున్న మన్నెం మహేష్ ఇంట్లో మద్యం నిల్వలు పెట్టి బ్లాక్‌లో అమ్ముతున్నారనే సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి తనిఖీ చేసి అక్రమంగా గోనె సంచిలో నిల్వ ఉంచి వున్న 50 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం మద్యం వాటిల్లో నిలువ ఉంచిన మన్నెం మహేష్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారని, అతనిపై కేసు రిజిస్టర్ చేశామని తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా మద్యం షాపులు తీర్చుకోవని అదను చూసి అధిక రేట్లతో అక్రమమద్యాన్ని అమ్మి సొమ్ము చేసుకోవాలనుకునే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఇలాంటి ఘటనలు మండలంలో పురావృతమైతే ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం అక్రమార్కులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని మైపాడులో భారీ చోరీ జరిగింది. పోలీసులు బాధితులు తెలిపిన వివరాల మేరకు.. మైపాడులో ఆర్ఎంపి డాక్టర్‌గా ఉన్న కోసనం కోటేశ్వరరావు దంపతులు సెప్టెంబర్ 10వ తేదీన హైదరాబాదుకు కన్ను ఆపరేషన్ నిమిత్తం వెళ్లారు. కాగా మంగళవారం సాయంత్రం చుట్టుపక్కల నివాసముండే వారు తలుపులు పగల గొట్టి ఉండడాన్ని గమనించి పోలీసులకు, కోటేశ్వరరావుకు సమచారం ఇచ్చారు. హుటాహుటిన పోలీసులు బాధితులు ఇంట్లోకి వెళ్లి పరిశీలించారు. బీరువాలో ఉన్న 37 సవర్ల బంగారం, లక్షా75వేల రూపాయల నగదును దుండగులు అపహరించినట్లు గుర్తించారు. హుటాహుటిన సిఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ నాగార్జున రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీమ్‌తో వేలిముద్రలు సేకరించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గత ప్రభుత్వ అవినీతిని వెలికితీస్తాం..

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-బిట్రగుంట : గత ప్రభుత్వంలో నాగులవరం సొసైటీలో జరిగిన అవినీతిని త్వరలో వెలికి తీస్తామని బోగోలు పంచాయతీ మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చిలకపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పనులను అవినీతి రాజ్యమేలిందని దుయ్యబట్టారు. నాగులవరం సొసైటీలో రూ.80లక్షల అవినీతి జరిగిందని, చెరువులు దొంగతిప్ప బీడును వరి పంట పొలాలుగా చూపి పుట్టి రూ.3వేలకు చొప్పున వసూలు చేశారని, దానిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, త్వరలో అవినీతిని బయటికి తీస్తామని తెలిపారు. అదేవిధంగా జగనన్న కాలనీలో 50 అంకణాల స్థలం ఆక్రమించి ఇంటిపన్ను పత్రాలు సృష్టించి కోర్టుకు వెళ్లింది ఎవరో తెలపాలని కోరారు. గంగమ్మ పోలేరమ్మ మన్యం భూములు దేవాదాయ శాఖ ఆధీనంలో ఉండేవని గత 40యేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం వెట్టిచాకిరి వ్యవస్థను నిర్మూలన చేసి పెద్దగొల్ల, చాకలి, కాపు, కుమ్మర, తదితరులకు ప్రభుత్వం భూమిని కేటాయించిందని తెలిపారు. పెదగొల్లైన చిలకపాటి తిరుపతయ్యకు సర్వేనెంబర్ 89/2లో 1.77 సెంట్ల భూమిని కేటాయించినట్లు తెలిపారు. అవినీతి చేసి దొరికిపోయి అందరిని అవినీతిపరులుగా చిత్రించాలనుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తాగునీరు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - వరికుంటపాడు : వేసవిని దృష్టిలో ఉంచుకొని సాగునీటి ఎద్దడి లేకుండా చూసేందుకు కృషి చేస్తామని టిడిపి మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు, సర్పంచి సుశీలమ్మ అన్నారు. మండలంలోని తోడుగుపల్లిలో బుధవారం తాగునీరు బోరు వేసేందుకువారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం లోని తాగునీరు జనాభాకు తగిన విధంగా లేకపోవడంతో ప్రస్తుతం కొత్త బోర్ వేస్తున్నట్లు వారు తెలిపారు. త్వరలో మోటారు ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేస్తామన్నారు. టిడిపి నాయకులు తెల్లగొర్ల వెంకటయ్య, దనెంకుల నాగేంద్ర, మాదినేని వెంగలరావు, నక్కల నాగేశ్వరరావు, నక్కల నాగార్జున స్వామి, నక్కల ఎరుకులయ్య, మచ్చ గురుబ్రహ్మయ్య, తదితరులున్నారు.

శివాలయంలో పూజలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి శివాలయంలో మహాలయ అమావాస్య సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారికి సామూహిక రుద్రాభిషేకం, రుద్రహెూమం, తిలతర్పణ పిండ ప్రధాన కార్యక్రమం జరిగాయి. పలుగ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివాలయం కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- అభిరామ్ హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రక్తదానం అనేది ప్రాణదానం లాంటిదని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ తమ రక్తాన్ని దానం చేయాలని అభిరామ్ హాస్పిటల్స్ ఎమ్‌డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్‌కుమార్ అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని అభిరామ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు వారి సహకారంతో నోవా బ్లడ్ బ్యాంకు వారి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 55మంది తమ రక్తదానం చేశారు. అనంతరం డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తమ ఆస్పత్రి ఆధ్వర్యంలో గత 12యేళ్ల వ్యవధిలో 20 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరాల్లో సుమారు 1800 యూనిట్ల రక్తాన్ని సేకరించామన్నారు. రక్తదాన శిబిరాలకు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. 18యేళ్లు నిండిన ప్రతిఒక్కరూ కూడా రక్తదానం చేసి తమ ప్రాణదాతలుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. శిబిరంలో ఆయన స్వయంగా రక్తదానం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. తాము ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలను విజయవంతం చేసేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.



రక్తదానం చేస్తున్న డాక్టర్ కె వి శ్రావణ్‌కుమార్

పింఛన్ అందజేత

ప్రజాశక్తి - వరికుంటపాడు : అనారోగ్య కారణాలతో నెల్లూరు కేన్సర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పింఛన్ లబ్ధిదారురాలికి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కొండపనాయుడు బుధవారం హాస్పిటల్‌కు వెళ్లి పింఛన్‌ను అందజేశారు. మండలంలోని కాకొల్లువారిపల్లి గ్రామానికి చెందిన తురక సత్యవతి ఇటీవల ఆరోగ్యం బాగా లేక కేన్సర్ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేయించు కున్నారు. అక్టోబర్ పింఛన్ పంపిణీ సమయంలో ఇంటి వద్ద లేకపోవడంతో వివరాలు కనుక్కున్న రామపురం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కొండపనాయుడు బుధవారం నెల్లూరులోని కేన్సర్ హాస్పిటల్‌కు వెళ్లి అందచేసి తన ఉద్యోగ బాధ్యతను చాటుకున్నారు. హాస్పిటల్‌కు వెళ్లి పింఛన్ అందజేయడంతో తురక సత్యవతి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఏదేమైనా హాస్పిటల్‌కు వెళ్లి పింఛన్‌ను అందించడం ఆయన మంచితనానికి నిదర్శనమని పలువురు కొనియాడుతున్నారు.

సిఐ గంగాధర్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సిఐగా బాధ్యతలు చేపట్టిన గంగాధర్‌ను ఐక్య ఫౌండేషన్ చైర్మన్ పయ్యావుల రామకృష్ణ చౌదరి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం రామకృష్ణ చౌదరి ఐక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాల గురించి సిఐకు వివరించారు.

మహారాజశ్రీ మోటార్ ఆక్సిడెంట్స్ క్లెయిమ్ ట్రిబ్యునల్ (జడ్జి మహిళా కోర్టు-కం-నాలుగువ అదనపు జిల్లా కోర్టు) ఖమ్మం
MAT OP.No. 565/2023
బిట్వీన్
లింగాల కమల ... క్లెయిమ్ పిటిషనర్
మరియు
1.మల్లినేని ప్రకాశం
2.ది.యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వీరి తరుపున వీరి బ్రాంచ్ మేనేజర్, నెల్లూరు
..... రెస్పాండెంట్స్
టు
రెస్పాండెంట్ నెం 1 :
మల్లినేని ప్రకాశం, తండ్రి:శంకరయ్య, వయస్సు: 59, వృత్తి: డైవర్ మరియు ఓనర్ లారి నెం AP26-Y -3578, నివాసం:ఇంటి.నెం 26-3-2259, 13వ క్రాస్ రోడ్డు చంద్రమౌళినగర్ , నెల్లూరు నగరం, జిల్లా,
నోటీసు
పైన తెలిపిన క్లెయిమ్ పిటీషనర్ మీపై మోటార్ ఆక్సిడెంట్ క్లెయిమ్ రాబట్టుకొనుటకై పైన తెలిపిన కోర్టు(మహారాజశ్రీ మోటార్ ఆక్సిడెంట్స్ క్లెయిమ్ ట్రిబ్యునల్ (జడ్జి మహిళా కోర్టు-కం-నాలుగువ అదనపు జిల్లా కోర్టు) : ఖమ్మం నందు MATOP నెం 565 ఆఫ్ 2023 దాఖలు చేసియున్నారు. అట్టి O.Pలో మీ హాజరు కొరకు ది.23/10/2024న వాయిదా ఉండి వున్నది. కావున ఆ రోజు మీరు స్వయముగా కాని లేక మీ తరుపు న్యాయవాది ద్వారా కాని జవాబు చెప్పుకోనుటకు పైన తెలిపిన కోర్టు యందు ఉదయం 10:30 ని.లకు హాజరు కాగలరు లేని ఎడల మీ పరోక్షములో తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.
// కోర్టు వారి అనుమతితో//
ఖమ్మం
తేది 01-10-2024
ఉబ్బన రామకృష్ణ,
న్యాయవాది, ఖమ్మం
సెల్ 9849512963

కావలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఏ.ఎస్. నెం.12/2021
బిట్వీన్ :
1. **జంపాని వెంకటేశ్వర్లు,** తండ్రి లేట్ పెద చెంచయ్య, హిందూ, వయస్సు 75 సం॥లు, నివాసం : కొనదిన్నె గ్రామం/ పోస్టు, కావలి మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా. - అప్పిలెంట్
వర్సెస్
మొఘల్ రిజ్వాన్ బేగ్,
మరియు ఇతరులు - రెస్పాండెంట్స్
నోటీసు
ఆర్.5) **షేక్. ఆసిఫా బేగం,** W/o **బాషా సాహెబ్,** ముస్లిం, వయసు 50 సం॥లు, విష్ణాలయం వీధి, కావలి. ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
ఆర్.9) **షేక్.పర్వీన్ బేగం,** W/o **జిలానీ బాషా,** ముస్లిం, వయసు 39 సం॥లు, వివేకానంద పార్కు, కావలి టౌన్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
అనువారికి,
పై నెంబరు అప్పీలులోమీరు 5వ, 9వ, రెస్పాండెంట్స్ అయి వుండి ఉన్నారు. ఈ నెంబరు అప్పీలులో అప్పెలెంట్ అప్పీలు దాఖలు చేసుకొని ఉండి ఉన్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం **తే04-10-2024ది** నకు వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** పై కోర్టులో మీరు గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై, ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మిమ్ములను ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.
వాయిదా: **తే04-10-2024ది**
ఇట్లు,
జి.రాజేంద్రవరప్రసాద్,
పి.వి.రమణారెడ్డి,
జి.రవీన
అడ్వకేట్స్, కావలి.
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

విజమూరులో

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-వింజమూరు :మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీ లలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ మన దేశానికి చేసిన సేవలను స్వాతంత్ర్య సమరంలో ఆయన పాత్రను వివరించారు. ప్రజ లంతా గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు కోరారు.కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

కందుకూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి–కందుకూరు

కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ , లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి ఇరువురి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షులు దామల్లేశ్వరరావు మాట్లాడుతూ అహింసా సత్యాగ్రహాలతోటి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహనీయులు మహాత్మా గాంధీ అని అన్నారు. ఆయన చూపించిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. అలాంటి వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధికారి ప్రతినిధి షేక్ రఫీ, మంచిరాజు మురళీమోహన్, రావులకొల్లు వెంకటేశ్వర్లు, చలంచర్ల రమణమూర్తి, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, కోట కిషోర్, కాకుమాని ప్రవీణ్ కుమార్, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, చక్కా వెంకట కేశవరావు, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, ఇస్కాల మధు, కంకణాల వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకటేష్, నూకల సుబ్బారావు, కనుమర్లపూడి నరసింహారావు,ఇన్నమూరి శ్రీను, చీదెండ్ల కష్ణ, కొత్త ప్రసాదు, పాలూరి ప్రసాదు, మోదడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-వింజమూరు: మండల పరిధిలోని అన్ని శైవ క్షేత్రాలలో ఈనెల 3 నుంచి 12వ తేదీ వరకు దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ నిర్వహణ తెలిపారు. ఇందులో భాగంగానే వింజమూరు లోని శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో వింజ పరమేశ్వరి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అందులో బాగానే స్వామి వారికి మూడో తేదీ ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పల్లకి సేవలు, అన్నదాన కార్యక్రమాలు సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా భజనలు భక్తి రంజకమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజలందరూ ఎక్కువ సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ పాలక మండల సభ్యులు కోరారు.

ఆ వీఆర్‌ఓల గురించి కలెక్టర్ ఆరా..?

-"ప్రజాశక్తి' వార్తకు స్పందన..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కలెక్టర్ ఆనంద్ రాజకీయ పైరవీలకు, ఒత్తిళ్లకు ఏమాత్రమూ తలొగ్గకుండా బదిలీల ప్రక్రియ చేపట్టిన విషయం తెలిసిందే. ఎక్కడ పొరపాటు జరిగిందో ఏమో తెలియదు గానీ జిల్లాలో దగ్గర దగ్గర 750 మంది వరకు వీఆర్‌ఓలు బదిలీ కావాల్సి ఉంది.వారిలో తొమ్మిది మంది వీఆర్ఓల బదిలీలు నిలిచి పోయాయి. దాంతో "వీఆర్ఓల బదిలీలకు బ్రేక్..రెవెన్యూ శాఖలో మల్ల గుల్లాలు" అనే శీర్షికతో సెప్టెంబర్ 30వ తేదీన ప్రజాశక్తి ది నపత్రికలో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన కలెక్టర్ ఆనంద్ బదిలీ కాకుండా ఆగిన ఆ తొమ్మిది మంది వీఆర్వోల గురించి ప్రత్యేకంగా అరాతీసినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత తహశీల్దార్ కార్యాలయాల నుంచి ఆ వీఆర్వోలకు సంబంధించిన సర్వీస్ రికార్డులను పరిశీలించేందుకు కలెక్టర్ ఈ నెల 1వ తేదీన తన కార్యాలయానికి తీసుకొచ్చినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న ఆ వీఆర్ఒలు ఒక్కసారి గా ఉలిక్కి పడ్డారు. ఏదేమైనా బదిలీ వేటు నుంచి ఆ తొ మ్మిది మంది వీఆర్వోలు ఎలా తప్పించుకోగలిగారు? ఇది ఎలా సాధ్యమైంది.? అందుకు గల కారణాలు ఏమిటి ? అనే అంశాలు కలెక్టర్ దర్యాప్తులో బట్ట బయలు కానున్నాయి.

వృక్ష సంపద పెంపునకు కృషి

బుచ్చిరెడ్డిపాలెంలో

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

దేశంలో వృక్ష సంపద పెంపునకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు తమ వంతు కృషి చేస్తున్నట్లు బుచ్చిరెడ్డిపాలెం వాసవి క్లబ్ సభ్యులు అన్నారు. ఈ మేరకు జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడు కలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ మెంబర్స్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపుమేరకు కోటి సీడ్ బాల్స్ ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు దీనిద్వారా వక్ష సంపదకు తమ క్లబ్ ద్వారా కషి చేస్తున్నామని తెలిపారు దేశంలో వక్ష సంపద పెంపు వల్ల ఆక్సిజన్ శాతం పెరిగి మానవ మనుగడకు దోహదప డుతుందని తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమాన్ని మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చేపట్టడం చాలా సంతోషంగా ఉంద న్నారు. సూర్యుడు అస్తమించని సామ్రా జ్యాన్ని స్థాపించే బ్రిటిష్ వారిని గజగజలా డించిన మహాత్మా గాంధీ అందరికీ ఆదర్శమని ఆయన అడుగుజాడల్లో నడవటం అవసరమని తెలిపారు ఈ కార్యక్రమంలో సివిఆర్, హజరత్ బాబు, సుబ్బారావు, సురేంద్ర, మోహన్, గోవిందయ్య, శేషయ్య, మాల కొండయ్య,తదితరులు పాల్గొన్నారు.

చెత్తపన్ను రద్దుపై హర్షం

ప్రజాశక్తి-విడవలూరు

గత వైకాపా ప్రభుత్వంలో అడ్డగోలుగా చెత్త పై పన్ను వేసి జగన్ మోహన్ రెడ్డి ప్రజలను అధిక భారానికి గురి చేశారని బుధవారం మండల కార్యాలయంలో అధికారులతో కలిసి రోడ్లను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆ చెత్త ప్రభుత్వం విధించిన పన్నును కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తానని చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. బుధవారం మచిలీపట్నంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమ వేదికగా చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. చెత్త పన్ను రద్దు పట్ల ప్రజలకు భారం తగ్గింది. గత 5 సంవత్సరాల కాలం

రోడ్లను శుభ్రం చేస్తున్న దృశ్యం

లో చెత్త పన్ను పై చాలా ఇబ్బందులు పడ్డారు. పైగా చెత్త పన్నుపై మాట్లాడిన నాయకులపై అక్రమంగా కేసులు కూడా పెట్టారు. మాటకు కట్టుబడిన నాయకుడు కాబట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సమక్షంలో చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ ని ఈ రోజు చెత్త పన్ను రద్దు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం, ప్రజల కోసమే ఆలోచిస్తుంది, ప్రజల కోసమే పనిచేస్తుంది. ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకునే వ్యక్తులు ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి అవ్వడం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టం. ప్రజల సమక్షంలో చెత్తపన్ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కార్యాలయ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సుకు తరలిన భోజన కార్మికులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

విజయవాడలో నిర్వహిస్తున్న ఏపీ మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర సదస్సుకు బుధవారం మండలంలోని భోజన కార్మికులు పెద్ద ఎత్తున తరలి వె ళ్లారు. భోజన కార్మిక యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు తమ్మిరెడ్డి రేవతి, శీనమ్మ ట్రెజరర్ సుభాషిణి, మమత, కామాక్షమ్మ, వనమ్మ, భవాని, నాగలక్ష్మిల సారథ్యంలో భోజన కార్మికులు వెళ్లారు. వీరికి మండల సిఐటియు నాయకులు మారుబోయిన రాజా, నాశిన పరశురామయ్య తదితరులు సాగనంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోజన కార్మికులపై రాజకీయ వేధింపులు అధికమయ్యాయన్నారు. రాజకీయ వేధింపుల్లో భాగంగా భోజన కార్మికులను విధుల నుంచి తొలగిస్తుండడాన్ని వారు తీవ్రంగా

విజయవాడకు బయల్దేరుతున్న భోజన కార్మికులు

ఖండించారు. పథకంలో పని చేస్తున్న కార్మికులను గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రతి నెలా 5వ తేదీలోపు బిల్లులు, వేతనాలు పంపిణీ చేయా లని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూఛార్జీలు పెంచాలని తెలిపారు. వంట గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని సూచించారు. భోజన పథకాన్ని ప్రైవేట్ పరం చేయొద్దని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, సంవత్సరానికి రెండు జతల యునిఫా మ్స్ ఇవ్వాలన్నారు. విధులు నుంచి తొలగిం చిన కార్మికులను తక్షణమే తీసుకోవాలని కోరారు. ఈ మేరకు తమ పదకొండు డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సుకు బయలుదేరి వెళ్లారు.

పోలీసుల అదుపులో నిందితులు

నలుగురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు : దొంగతనాలకు అలవాటు పడి పోలీసుల నుంచి తప్పించుకొని తిరుగుతున్న 4గురు నిందితులను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, వారి నుంచి రూ.4 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, నగదు, చోరీ సమయంలో వాడిని కారు, మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ డిఎస్‌పి జి.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం రూరల్ డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితులు అరెస్టు, సొత్తు , నగదు స్వాధీనం చేసుకున్న విధానాన్ని మీడియాకు వివరించారు. ఇందుకూరుపేట మండలం పరిధిలోని పల్లిపాడు గ్రామానికి చెందిన దివి వెంకటేష్, పడారుపల్లి, చలపతి నగర్ ప్రాంతానికి చెందిన తూపిలి గిరీష్‌కుమార్, వెంకటేశ్వరపురం, భగత్‌సింగ్ కాలనీకి చెందిన సయ్యద్ ఫరూర్ కరీముల్లా, తమ్మిశెట్టి ఏడుకొండలు అను వారిని నిందితులుగా పేర్కొన్నారు. గత ఏడాది నవంబరు 11వ తేదిన సౌత్‌మోపూరు గ్రామంలో ఇలపులత తన కుటుంబ సభ్యులతో కలిసి రాత్రి సమయంలో నిద్రించుచున్న సమయంలో ఇంటిలోకి ప్రవేశించి బంగారు ఆభరణాలు, నగదు చోరీకి పాల్పడినట్లు గుర్తించామన్నారు. ఇందుకూరు పేట పల్లిపాడు ప్రాంతంలో ఇసుకరీచ్‌కి సంబంధించిన నగదు తో ఇంటికి వెళ్తున్న సమయంలో దారి దోపిడీకి పాల్పడినట్లు తమ విచారణతో నిర్ధారించామన్నారు. నిందితుడిగా ఉన్న తూపిలి గిరీష్‌కుమార్ నేర చరిత్ర కలిగిన వాడని, ఓ హత్య కేసులో ముద్దాయిగా గుర్తించామన్నారు. నిందితులను అరెస్టు చేయడం, వారి నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభను కనపరిచిన పోలీసులకు రివార్డులు ప్రకటించారు.

సన్మానం చేస్తున్న దృశ్యం

పారిశుధ్య కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం పారి శుధ్య కార్మికులకు సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ మహాత్ముని జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువ లేనివని దేశం గర్వించదగ్గ వారిలో ప్రథమ స్థానం గాంధీ మహాత్మునికి దక్కుతుందన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో అంకిత భావంతో కృషి చేస్తున్న కార్మికుల సేవలు మరువలేనివన్నారు. కార్మికులను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డి బదిలీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విస్తరణాధికారి ఇఒపిఆర్‌డి అధికార బాధ్యతలు వహిస్తున్న ఎం. నారాయణ రెడ్డి బదిలీ అయ్యారు. నారా యణ రెడ్డి బుచ్చిరెడ్డి పాలెం ఎంపిడిఒ కార్యాలయానికి బదిలీ అయ్యారు.